# సాంస్కృతిక / సాహిత్య సంస్థలకు ఆర్థిక సహాయం

# మార్గదర్శకాలు

1. సాంస్కృతిక / సాహిత్య సంస్థలు తప్పనిసరిగా రిజిష్టరు చేసి యుండాలి

2. సంస్థ గత సంవత్సరంలో నిర్వహించబడిన కార్యక్రమాలపై ఆదాయ వ్యయాలను గణాంకాధికారిచే ఆడిట్ చేయబడిన స్టేట్‌మెంట్‌ను తప్పనిసరిగా జతపరచాలి.

3. ఏ సంస్థకు ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.5.00 లక్షలకు మించి సహాయం అందించబడదు.

4. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహించిన వారికి రూ.5.00 లక్షలకు మించి సహాయాన్ని అందించే విషయం పరిగణించబడుతుంది.

5. కార్యక్రమాల నిర్వాహకులు అనుబంధం-ఎ లో నిబంధింపబడిన అంశాలను పూర్తిచేసిన పత్రాన్ని నెల రోజుల ముందుగానే శాఖకు అందజేయవలసి ఉంటుంది.

6. శాఖకు ఏ సమాచారం అందించకుండా/అనుమతి పొందకుండా ప్రదర్శించిన/నిర్వహించిన కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందజేయబడదు.

7. సంస్థలు, నిర్వాహకులు గత సంవత్సరం ప్రదర్శించిన కార్యక్రమ వివరాలను, ఛాయా చిత్రాలను, వార్తా పత్రికల కథనాలను తప్పనిసరిగా శాఖకు పంపించవలసి వుంటుంది.

8. ఆర్థిక సహాయం ఆన్‌లైన్ ద్వారానే అందించబడుతుంది.

9. సంస్థలు, నిర్వాహకులు ప్రదర్శింపచేసిన కార్యక్రమ వివరాలు, పాల్గొన్న కళాకారులు, సాంకేతిక నిపుణులు వారి వారి ఫోన్ నెంబర్లు, బ్యాంకు ఖాతా, ఐ.ఎఫ్.సి.కోడ్ వివరాలు తప్పక తెలియచేయవలసి వుంటుంది. కళాకారులకు చేసే చెల్లింపులు అన్ని వారి వారి బ్యాంకు ఖాతాలోనే జమచేయబడతాయి.

10. సంస్థలు, నిర్వాహకులు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో ఆయా ప్రదర్శనలకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక సమితి" సౌజన్యంతో అని బ్యానర్లు, పోస్టర్లు, ఆహ్వాన పత్రికలన్నింటిలో ప్రస్ఫుటంగా కనిపించే విధంగా వ్రాయాలి.

11. సంస్థలు, నిర్వాహకులు తాము ప్రదర్శింపచేసిన కార్యక్రమాలకు సంబంధించిన ఛాయాచిత్రాలు, వివిధ పత్రికల కథనాలను, ఖర్చు చేసిన ధనానికి రసీదులు, ముందస్తు రసీదులు (అడ్వాన్సు స్టాంపు రిసీప్టులు) దాఖలు చేయాలి.

12. సంస్థలు, సమాజాలు ఏ విధమైన విబేధాలు, ఘర్షణలు, ఉద్రిక్తతలకు తావిచ్చే కార్యక్రమాలు నిర్వహించకూడదు.

13. సంస్థలు, సమాజాలు ప్రభుత్వాన్ని ప్రభుత్వ విధానాలపై విమర్శలు, కుల, మత, ప్రాంతీయ విబేధాలు రేకెత్తించే, కార్యక్రమాలు నిర్వహించరాదు.

14. సంస్థలు, సమాజాలు నిర్వహించే కార్యక్రమాలు మన సంస్కృతీ సాంప్రదాయాలను, మానవత్వ విలువలను పరిరక్షించే విధంగాను, దేశభక్తి, జాతీయ సమైక్యత, మత సామరస్యాన్ని చాటిచెప్పే విధంగానూ వుండాలి.

# అనుబంధం - ఎ

**జి.ఒ.ఎం.ఎస్.నెం.6, యువజనాభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ తేది. 14.07.2016**

**సాంస్కృతిక సంస్థలకు ఆర్థిక సహాయం అందజేయు అభ్యర్థన పత్రం**

---

1) సంస్థ పేరు, పూర్తి చిరునామ, టెలిఫోన్,ఇ-మెయిల్,:

2) సంస్థ ఛైర్మన్/కార్యదర్శి పేరు :

3) సంస్థ ప్రారంభించిన తేది, రిజిస్ట్రేషన్ నెం :
సంస్థ రిజిస్ట్రేషన్ కాపి మరియు మెమొరాండం
వివరాలు (కాపీని జతపర్చవలెను) :

4) సంస్థయొక్క ముఖ్యాంశాలను సంక్షిప్త సమాచార
కాపీని జతపర్చవలెను. :

5) ఆర్థిక సహాయం కోసం కార్యక్రమాలు, ప్రాజెక్టు
వివరాలు :

6) కార్యక్రమ నిర్వహణకు అయ్యే ఖర్చు వివరాలు
జతపరచవలెను (బడ్జెట్ వివరాలు ప్రత్యేకంగా
జతపరచవలెను) :

7) కార్యక్రమ / ప్రాజెక్టు నిర్వహణకు ఇతరుల
ఆర్థిక సహాయం :

8) కార్యక్రమాల్లో పాల్గొనే కళాకారుల వివరాలు :
(బ్యాంకు ఖాత నెం. ఐ.ఎఫ్.సి.కోడ్ వివరాలు
ప్రత్యేక కాగితం జతపరచవలెను.)

9) ఆర్థిక సహాయం కోరుతున్న మొత్తం :

10) సంస్థ గత సంవత్సరపు జమాఖర్చుల వివరాలను
తెలియచేస్తున్న ఆడిట్ సర్టిఫికెట్, ఆర్థిక వనరుల
వినియోగ పత్రం తప్పని సరిగా జతపర్చాలి. :

11) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఏమైనా
నిధులు పొందారా :

12) గత సంవత్సర కార్యక్రమాలపై పత్రికల
సమీక్షలు, ప్రకటనలు, సావనీర్‌ల కాపీలు,
టికెట్‌ల వివరాలు, జతపరచవలెను. :

---

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతీ సమితి పొందుపరచిన నియమనిబంధనలకు లోబడి పైన తెలియజేసిన వివరాలన్నీ యదార్థాలేనని తెలియచేస్తున్నాము.

సంస్థ అధికారి సంతకము
పేరు :

తేది — హోదా

ప్రదేశము — సంస్థ ముద్ర